క్లుప్తంగా

కార్గిల్ వీరులకు నివాళి


అమరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులు

నల్లగొండ రూరల్ : కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత యుద్ధవీరుల చిత్రపటాలకు బుధవారం స్థానిక సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంది పాపిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ సైనికుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐబీసీ ఛానల్ ఎండీ ఏచూరి శైలజభాస్కర్, కౌన్సిలర్ యామ కవితాదయాకర్, బీజేపీ నాయకులు నాగం వర్షిత్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి బండారు వెంకటేశ్వర్లు, జ్యోతి, జగిని యుగేందర్, మానస, రమేష్‌బాబు, కిశోర్‌కుమార్, వీరయ్య, రామకృష్ణ, రమాదేవి, సమంత, భాగ్య, వెంకన్న, గోపి కిషన్, శోభారాణి, భాస్కర్‌రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న ఎంపీపీ శ్రీదేవి

నకిరేకల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన కేతేపల్లికి చెందిన మైనంపాటి శివకు నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు బీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి ఆర్థికసాయం

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామానికి చెందిన పెరపాక రాములు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ద్వారా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కేతేపల్లి : మండలంలోని చెర్కుపల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన గంట సుధాకర్ కుటుంబ సభ్యులను బంటు జ్యోతి ఫౌండేషన్ అధ్యక్షుడు బంటు మహేందర్ బుధవారం పరామర్శించారు. సుధాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.

బీటెక్ విద్యార్థికి చేయూత


నగదు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నల్లగొండ టౌన్ : బీటెక్ మొదటి సంవత్సరం ఫీజు కట్టడానికి ఇబ్బందులు పడుతున్న నిరుపేద విద్యార్థికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి చేయూతను అందించారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న పట్టణంలోని పద్మానగర్‌కు చెందిన ఆలె బుచ్చయ్య–చంద్రమ్మ కుమారుడు ఆలె లక్ష్మీనరసింహకు మొదటి సంవత్సరం ఫీజు రూ. 22,500 లను గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి పంపించడంతో బీఆర్ఎస్ నాయకులు సుఖేందర్‌రెడ్డి నివాసంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరుగు పెద్దులు, యామ దయాకర్, బషీర్, ఇంద్రసేనారెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, చాంద్‌పాష పాల్గొన్నారు.

అలుగుపోస్తున్న చెరువు


ఈదులూరులో అలుగుపోస్తున్న చెరువు

కట్టంగూర్ : వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి నీటి ప్రవాహం రావడంతో మండలంలోని ఈదులూరు చెరువు నిండి అలుగుపోస్తుంది. చెరువు జలకళ సంతరించుకోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వేదాసు శ్రీధర్ పాదయాత్ర


కరపత్రం అందజేస్తున్న వేదాసు శ్రీధర్

నకిరేకల్ : యువజన కాంగ్రెస్ నాయకుడు వేదాసు శ్రీధర్ చేపట్టిన పల్లె పల్లెకు కాంగ్రెస్–గడప గడపకు పాదయాత్ర నకిరేకల్‌లోని పలు వార్డుల్లో బుధవారం కొనసాగింది. శ్రీధర్ తోపాటు మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య వార్డుల్లో పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా జలంధర్‌రెడ్డి, గునగంటి రాజు, ముద్దం విజయ్, సైదులు పాల్గొన్నారు.

డబ్బులు ఇస్తేనే మరమ్మతులు !

- ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరుకు డబ్బులు డిమాండ్ చేస్తున్న సిబ్బంది
- రవాణాకు వాహనం ఉన్నా సాకులు చెబుతున్న డ్రైవర్
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు


మరమ్మతు కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్న ఎల్లలగూడెం రైతులు


నిరుపయోగంగా ఉన్న వాహనం

మునుగోడు : ఖరీఫ్ సీజన్‌లో మునుగోడు మండలంలో వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పొలాలకు నీరు పెట్టేందుకు వ్యవసాయ బోర్లను వినియోగిస్తుండడంతో మోటార్లకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ఆ ట్రాన్స్‌ఫార్మర్లను బాగుచేయించేందుకు మునుగోడు డివిజన్ కార్యాలయంలోని మరమ్మతు కేంద్రానికి తీసుకెళ్తే డబ్బులు ఇస్తేనే మరమ్మతులు చేస్తామని సిబ్బంది అంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు కనీసం రూ.1400 ఇస్తే తప్ప బాగుచేయడం లేదని, డబ్బులు ఇవ్వని రైతుల ట్రాన్స్‌ఫార్మర్లను రోజుల తరబడి బాగు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంటున్నారు.

వాహనం ఉన్నా.. ఉపయోగం సున్నా

మునుగోడు డివిజన్ పరిధిలో ఏ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైనా దానిని అక్కడి నుంచి మరమ్మతు కేంద్రానికి ఉచితంగా తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఓ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటుచేసి డ్రైవర్‌ను నియమించింది. కానీ ఆ వాహన డ్రైవర్ ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకురాకుండా వాహనం బాగులేదని, రోడ్లు బాగాలేవనే సాకులు చెప్పి కేంద్రం వద్ద నిరుపయోగంగా ఉంచుతున్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వాహనాన్ని అద్దెకు తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతు కేంద్రం వద్దకు తీసుకొస్తున్నారు.

ఎల్లలగూడెం రైతుల తిప్పలు..

మండలంలోని ఎల్లలగూడెం గ్రామంలోని ప్రభుత్వం 20 మంది రైతులకు ఒక 120 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసింది. ఆ ట్రాన్స్‌ఫార్మర్ 10 రోజుల క్రితం కాలిపోయింది. ఆ విషయాన్ని రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేసినా స్పందించలేదు. రూ.2500 ఇస్తేనే మరమ్మతులు చేస్తామని చెప్పడంతో రైతులు ఆ నగదు చెల్లించలేక ఊరుకున్నారు. నారుమడులు ఎండిపోవడంతో చేసేదిలేక రైతులు ఒక్కొక్కరు రూ.300 చొప్పున జమచేసుకొని రూ. 1500 చెల్లించి ఓ ట్రాక్టర్‌ను అద్దెకు తీసుకుని మరమ్మతు కేంద్రానికి తీసుకొచ్చారు. రూ.1400 చెల్లిస్తేనే ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేస్తామని విద్యుత్ సిబ్బంది తేల్చి చెప్పడంతో ఆ రైతులు చేసేదేమీలేక నగదు చెల్లించారు. డబ్బులు తీసుకున్న సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసి పంపారు. అయితే ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించిన వెంటనే మరమ్మతులకు గురవడంతో తిరిగి రైతులు మంగళవారం కేంద్రానికి ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకువచ్చారు. గతంలో వలె రూ.1400 చెల్లిస్తేనే ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు చేస్తామని సిబ్బంది చెప్పడంతో రైతులు మరమ్మతు కేంద్రం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్య కేవలం ఎల్లలగూడెం రైతులదే కాదు... ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి మరమ్మతుల కోసం వచ్చిన రైతులందరి పరిస్థితి ఇదే. సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ సమస్యలు పరిష్కరించడంలో జాప్యం చేయకుండా చూడాలని, ట్రాన్స్‌ఫార్మర్లకు ఉచితంగా రిపేరు చేయాలని డివిజన్ పరిధిలోని రైతులు కోరుతున్నారు.

నగదు ఇస్తేనే రిపేరు చేశారు



“ మా ట్రాన్స్‌ఫార్మర్ 10 రోజుల క్రితం కాలిపోయింది. మరమ్మతు చేయాలని విద్యుత్ సిబ్బందికి కోరితే డబ్బులు డిమాండ్ చేశారు. ఎవ్వరూ ఇవ్వకపోవడంతో 8 రోజుల వరకు పట్టించుకోలేదు, చేసేదిలేక ఒక ట్రాక్టర్ అద్దెకు తీసుకుని మరమ్మతు కేంద్రానికి తీసుకొస్తే రూ.1400 ఇచ్చిన తరువాతే రిపేరు చేశారు. అది వెంటనే కాలిపోయింది. తిరిగి ట్రాన్స్‌ఫార్మర్ తీసుకొస్తే మళ్లీ రూ.1400 అడిగారు.

–తిరిపారి నాగరాజు, రైతు ఎల్లలగూడెం

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

“ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల విషయంలో జాప్యం చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైన విషయం నా దృష్టికి రాలేదు. సోమవారం ఒక ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు చేయించి పంపించా. ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేసినందుకు రైతులు ఒక రూపాయి కూడా ఇచ్చేది లేదు. డబ్బులు తీసుకున్న సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా.

–ఎస్. సురేష్, విద్యుత్, ఏఈ

కబ్జా భూములను స్వాధీనం చేసుకోవాలి


నిరసన వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

మునుగోడు : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ, ఐబీ అధికారులకు ఎంపీపీ కర్నాటి స్వామి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు పెద్ద చెరువులోని భూమితోపాటు అలుగు ప్రాంతంలో అక్రమ కట్టడాలను ఎందుకు అడ్డుకోవడంలేదని ఐబీ, రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. అంతకు ముందు వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలు చదివి వినిపిస్తుండగా యాదవులకు ప్రభుత్వం అందిస్తున్న గొర్రెల పంపిణీ మునుగోడు మండలంలో ఎందుకు చేయడం లేదని జక్కలవారిగూడెం సర్పంచ్ ప్రశ్నించారు. మండలంలో నకిలీ ఎరువులు విక్రయిస్తుంటే అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న అన్నారు. వివిధ గ్రామాల్లోని చెరువుల్లోని ఒండ్రు మట్టిని అక్రమంగా తరలిస్తుంటే ఐబీ అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని వెల్మకన్నె సర్పంచ్ చెలమల్ల వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఎంపీపీ స్వామి కలుగజేసుకుని కంపెనీ అనుమతులు రద్దు చేసేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కలెక్టర్‌కు లేఖ పంపిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ భాస్కర్‌గౌడ్, తహసీల్దార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల వంటావార్పు


వంటావార్పు నిర్వహిస్తున్న కార్మికులు

నల్లగొండ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం నల్లగొండ మిషన్ భగీరథ ఎస్ఈ కార్యాలయం ముందు మిషన్ భగీరథ కార్మికులు వంటావార్పు చేసి, మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మూడు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నా తమను పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు దీక్ష విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బత్తుల వెంకటేశం, నిమ్మనగోటి శ్రీను, కుర్తాల సైదులు, తిరుగుడు కృష్ణ, సంజీవరెడ్డి, ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం


పోస్టు కార్డులు చూపుతున్న జర్నలిస్టులు

నల్లగొండ రూరల్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గార్లపాటి కృష్ణారెడ్డి, మారబోయిన మధుసూదన్ అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని సీఎం దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక క్లాక్ టవర్ సెంటర్‌లో పోస్టుకార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ కార్డులు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉపయోగపడడం లేదని తెలిపారు. ఎంతోకాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నామని, ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా యాదగిరి, సుధాకర్, కత్తుల యాదగిరి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

దాడులను అరికట్టడంలో మోదీ విఫలం


చండూరులో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

చండూరు : మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం చండూరు మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సీపీఐ మునుగోడు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన లక్ష రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, బీసీ కులాల ఆర్థిక అభివృద్ధి కోసం ఇస్తున్న లక్ష రూపాయల ఆర్థికసాయం ప్రతి కుటుంబానికి అందించాలని కోరారు. నలపరాజు రామలింగయ్య అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజయ్య చారి యాదాద్రిభువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ రామచంద్రం, బొలుగూరి నరసింహ, తీర్పార్ వెంకటేశ్వర్లు, గిరి రమా మండల కార్యదర్శులు నలపరాజు సతీష్ కుమార్, భిక్షంరెడ్డి, చాపల శ్రీను, దుబ్బాక భాస్కర్, ఎస్ రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ మడిగెల బకాయిలు వసూలు చేయాలి

చండూరు : మున్సిపాలిటీ మడిగెల్లో అక్రమంగా నిర్వహిస్తున్న వైన్స్‌షాపునకు చెందిన సిట్టింగ్ దుకాణంపై చర్యలు తీసుకోవాలని, రెండు సంవత్సరాల కిరాయి బకాయి వసూలు చేసి దుకాణాలను స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. చండూరు మున్సిపల్ పాలకవర్గ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళవెంకన్న అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు పలు అంశాలను సమావేశం దృష్టికి తెచ్చారు. మున్సిపాలిటీలో నిధులు అక్రమంగా డ్రా చేస్తున్నారని ఆరోపించారు. పలు లావాదేవీలపై చర్చించేందుకు అకౌంటెంట్ సమావేశానికి హాజరుకాకపోవడంతో మరోసారి ప్రత్యేక సమావేశం వారంలోపు ఏర్పాటు చేస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బందికి పెరిగిన రూ.1000 వేతనం అమలు చేయాలని, రోడ్డు వెడల్పులో కూల్చివేయబడుతున్న మున్సిపల్ మడిగెల్లో ఉండే దుకాణదారులను ఖాళీగా ఉన్న షాపులోకి మార్చాలని తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో మున్సిల్ కమిషనర్ మొయిజుద్దిన్, వైస్ చైర్‌పర్సన్ సుజాత వెంకటేశ్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మా నిర్మాణ పనులు నిలిపివేయాలి


ధర్నా చేస్తున్న తేరట్‌పల్లి గ్రామస్తులు

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్‌లో నిర్మిస్తున్న క్రాంతి లాబరేటరీ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తేరట్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం మాట్లాడుతూ ఫార్మ భూతాన్ని తరిమికొట్టడానికి ప్రజలంతా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఫార్మా కంపెనీ యజమాన్యం ప్రజల వ్యతిరేకతను పట్టించుకోకుండా ముందుకు పోతోందని, వారికి గట్టుప్పల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ కర్నాటి మల్లేశం, భీమగాని మహేష్, ఉర్పంచులు సామల భాస్కర్, పంకెర్ల పద్మనరసింహ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గొరిగె సత్తయ్య, వెల్మకన్నె ఎంపీటీసీ చాపల మారయ్య, మాజీ సర్పంచు మలిగె శ్రీశైలం, వివిధ పార్టీల నాయకులు రమేష్, రాపోలు సత్తయ్య, శివ, నరసింహ, అచ్చిన శ్రీను, శ్రీనివాస్, సత్తయ్య, శ్రీకాంత్, ఎండీ పాష, గుర్రం కొండయ్య, దుర్గయ్య, బొట్టు శివ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


అభివాదం చేస్తున్న యూనియన్ నాయకులు

నల్లగొండ రూరల్ : ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన నల్లగొండ రీజియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ, 2013కు సంబంధించిన బాండ్ డబ్బులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులపై పని భారం తగ్గించాలని, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు తదితర సమస్యలపై ప్రభుత్వం చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్‌గౌడ్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ మారయ్య, యాదయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేందర్, రాష్ట్ర కోశాధికారి రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం



నల్లగొండ రూరల్ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

నల్లగొండ రూరల్ : కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జేఏసీ జిల్లా చైర్మన్ చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతుగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యగౌడ్, పోలె సత్యనారాయణ, అద్దెంకి నర్సింహ, మల్లయ్య, మారయ్య, రవి, వినోద్‌కుమార్, సతీష్, మురళి, రాములమ్మ, యాదయ్య, సైదులు, రాములు, ఎల్లేష్, అనీల్, నాగమణి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

రామగిరి(నల్లగొండ) : మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు, కత్తుల లింగుస్వామి, గండమళ్ల రాములు, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్, కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 21వ రోజుకు చేరింది. ముసురు వర్షంలో కూడా కార్మికులు సమ్మె కొనసాగించారు. సమ్మెలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీశైలం, మండల అధ్యక్షుడు పల్స సైదులు, నాగరాజు, సోములు, అలివేలు, యశోద, యదమ్మ, వేణు, శంకర్, ఎల్లమ్మ, లింగయ్య, వెంకటేశ్వర్లు, జానయ్య, శ్రీను, మల్లమ్మ, పాల్గొన్నారు.


చిట్యాలలో జీపీ కార్మికులకు భోజనం వడ్డిస్తున్న నారబోయిన శ్రీనివాస్

చిట్యాల : జీపీ కార్మికులు చిట్యాలలో చేపట్టిన సమ్మె బుధవారం 21వ రోజుకు చేరుకుంది. సమ్మెలో పాల్గొన్న కార్మికులకు మున్సిపల్ కార్మికులు ఏర్పాటుచేసిన భోజన సౌకర్యాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు ప్రారంభించారు. మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు ఏనుగు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రుద్రవరం నర్సింహ, పాల లక్ష్మయ్య, జడల నర్సింహ, బాకి అండాలు, జిట్ట మణెమ్మ, జనపాల జ్యోతి, పాల యమున, మల్లేష్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల భిక్షాటన

మునుగోడు : సమ్మెలో భాగంగా మునుగోడు మండలంలోని జీపీ కార్మికులు బుధవారం మండల కేంద్రంలో భిక్షాటన చేశారు. రెడ్డిమల్ల యాదగిరి, పందుల నర్సింహ, అరుణ, అచ్చమ్మ, పెంటయ్య, లక్ష్మణ్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 21వ రోజు కొనసాగింది. సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలెపల్లి రాములు, యాచారం రమేష్, వంపు ముత్తమ్మ, అజ్మాబాద్ సునీత, పద్మ, పోచమ్మ, నర్సింహ, శ్రీను, యాదమ్మ, రాములమ్మ, నర్సింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ అడ్మిషన్ విధానం ఎత్తివేయాలి


వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

నల్లగొండ రూరల్ : బీసీ సంక్షేమ వసతి గృహాల్లో అడ్మిషన్లకు ఆన్‌లైన్ విధానం ఎత్తివేయాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు చేరాలంటే ఆన్‌లైన్ అప్లికేషన్ చేయాలని ప్రభుత్వం జీఓ జారీ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆన్‌లైన్ విధానం తెలియక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏ ప్రభుత్వ శాఖలో లేనివిధంగా కేవలం బీసీ సంక్షేమ శాఖలో నిబంధనలు తీసుకురావడం విద్యార్థులను విద్యకు దూరం చేయడమే అన్నారు. జిల్లాలో బీసీ విద్యార్థులకు సరిపడా హాస్టళ్లు, గురుకులాలు మంజూరు చేయాలని కోరారు. ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ వసతి కల్పించాలన్నారు. హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగు నరేష్‌గౌడ్, రవికుమార్, కొంపల్లి రామన్నగౌడ్, తరుణ్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, ముఖేష్, శ్రీను, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ల ఐక్యతకు కృషి చేయాలి


సమావేశంలో పాల్గొన్న క్రిస్టియన్ ఫోరం సభ్యులు

రామగిరి(నల్లగొండ): జిల్లాలోని క్రిస్టియన్ల ఐక్యతకు క్రిస్టియన్ ఫోరం కృషి చేయాలని క్రిస్టియన్ ఫోరం సభ్యులు అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలో మాచర్ల జగ్జీవన్ అధ్యక్షతన నల్లగొండ క్రిస్టియన్ ఫోరం జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామూహిక క్రైస్తవ సమాధుల సాధన, క్రైస్తవ భవన నిర్మాణం, ప్రభుత్వ పథకాలు పేద క్రైస్తవులకు చేరవేయడంలో ఫోరం సభ్యులు భాగస్వాములు కావాలన్నారు. టీఎస్ క్రిస్టోఫర్, దాసరి ప్రశాంత్‌కుమార్, పసల శౌరయ్య, జాషువానాదర్, ఎస్‌పి జయప్రకాష్, ఎం.జయకర్, పీజే జేమ్స్, జేపీ ప్రభుచరణ్, శాంసన్, సంజీవయ్య, ఎలిషా, దేవదాస్, దేవయ్య, నవీన్‌కుమార్, జాన్, మధుసూదన్, ప్రవీణ్‌కుమార్, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యం అందించాలి

కనగల్ : దేశమంతా ఉచిత విద్య, వైద్యం అందించాలని సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండమీది అంజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30న నల్లగొండ పట్టణంలో సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని సైనిక సంక్షేమ సంఘం సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు వైద్యం వెంకటేశ్వర్లు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సభ్యులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో సర్వీస్ రోడ్డు

- సర్వీసు రోడ్డు వెంట సైడ్ ట్రాక్ లేకుండా నిర్మాణం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని జాతీయ రహదారి నిర్వహణ సంస్థ


గుంతలు తేలిన మట్టి రోడ్డు


సర్వీస్ రోడ్డు, హైవే మధ్యలో సైడ్ ట్రాక్ లేకుండా ప్రమాదకరంగా ఉన్న ప్రదేశం

రామగిరి(నల్లగొండ) : జాతీయ రహదారి వెంట ఉన్న సర్వీస్ రోడ్డు నిర్వహణను సంబంధిత నిర్వహణ సంస్థ పట్టించుకోకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి తోపాటు జాతీయ రహదారి 65కి అనుసంధానం చేస్తూ నార్కట్‌పల్లి–అద్దంకి–మేదరమెట్ల జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించారు. హైవే నిర్వహణ బాధ్యతలు పొందిన రామ్‌కీ కంపెనీ సర్వీస్ రోడ్లను పట్టించుకోకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డు

హైవే నిర్వహణ సంస్థ మొదటి నుంచి సర్వీస్ రోడ్డుపై అలసత్వం వహిస్తోంది. రోడ్డు నిర్వహణ ఎప్పుడూ అస్తవ్యస్తంగా ఉంటోంది. రెండు సంవత్సరాల క్రితం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద సర్వీసు రోడ్డు పనులు ప్రారంభించారు. పనులు మొదలుపెట్టినప్పటి నుంచి అన్నీ ఆటంకాలే ఎదురయ్యాయి. స్థానిక ప్రజల ఒత్తిడితో ఎట్టకేలకు గతేడాది రోడ్డును అసంపూర్తిగా వేసి పనులు ముగించారు. సర్వీసు రోడ్డు అంచు వెంట ట్రాక్ నిర్మించకుండానే వదిలేశారు. కొంతభాగం మట్టి రోడ్డులో గుంతలు పడి ప్రయాణానికి వీల్లేకుండా ఉంది. సంబంధిత కాంట్రాక్టర్ స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సైడ్ ట్రాక్ వేయిస్తాం

“ సిబ్బందితో కలిసి సర్వీస్ రోడ్డును పరిశీలిస్తాం. పని పూర్తి చేయడానికి కావాల్సిన వ్యయాన్ని అంచనా వేస్తాం. త్వరలో పనులు ప్రారంభించి సర్వీస్ రోడ్డు, హైవేకు మధ్యలో సైడ్ ట్రాక్ వేయిస్తాం.

–ప్రేమయ్య, హైవే సూపర్‌వైజర్